

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి | శనివారం నవంబర్ 28,2026

గుజరాత్ లో జరిగిన జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, సీఐడీ డబ్ల్యూఏఎస్ఐ పద్మలకు రజత పతకం

కరీంనగర్, నవంబర్ 27 విజన్ ఆంధ్ర



గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అఖిల భారత స్థాయి టేబుల్ టెన్నిస్ జట్టు పోటీల్లో తెలంగాణ పోలీస్ శాఖ తరఫున హుజూరాబాద్ సహాయ పోలీస్ కమిషనర్ వి. మాధవి మరియు సీఐడీ విభాగం మహిళా సహాయ ఉప నిరీక్షకురాలు కె. పద్మ విశేష ప్రతిభ కనబరిచారు. మహిళల జంటల 50 ఏళ్లు పైబడిన విభాగంలో వీరిద్దరూ రజత పతకాన్ని సాధించి రాష్ట్రానికి, పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు.గుజరాత్ లో జరిగిన జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన వీరిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారుఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఒకవైపు కఠినమైన పోలీస్ విధులు నిర్వర్తిస్తూనే, మరోవైపు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడం తోటి సిబ్బందికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నేను బ్రతికున్నంత వరకు కార్యకర్తల బాధ్యత నేనే తీసుకుంటా....

నూతనంగా ఎన్నికైన ఎఎంసి పిఎసి పాలకవర్గాలను సన్మానించిన

కాంగ్రెస్ సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి

గంభీరావుపేట నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)



నేను బ్రతికున్నంత వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బాధ్యత నేనే తీసుకుంటాననీ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున గంభీర రావు పెట్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హమీద్, వైస్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ల ను మరియు గంభీరావుపేట ఫ్యాక్స్ చైర్మెన్ వెంకటీ, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి మరియు డైరెక్టర్ల ను కే కే మహేందర్ రెడ్డి వారి వారి కార్యాలయాల్లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మరియు మాజీ డైరెక్టర్ ను కూడా కేక మహేందర్ రెడ్డి సన్మానించి వారికి వీడ్కోలు తెలిపారు. అనంతరం కే కే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కష్టకాలం లో ఉన్నప్పుడు పార్టీకీ అండగా ఉండి కేసులను సైతం ఎదుర్కొన్నవాళ్లను రాబోవు కాలంలో ఎదో రకం గా గుర్తించి అర్హులైన కార్యకర్తలందరికీ న్యాయం చేస్తానన్నారు, పదవుల విషయం లో సామాజిక న్యాయం పాటిస్తున్నామన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనలో అతివృష్టి, అనావృష్టి వచ్చినపుడు కేసీఆర్ పట్టించుకోలేదని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పంటకు నష్టపరిహారం చెల్లిస్తున్నారని మహేందర్ రెడ్డి అన్నారు. 24 గంటలు రైతుల సమస్యల గురించి ఆలోచిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనీ అన్నారు, అభివృద్ధి సంక్షేమ పథకాల తో పాటు రైతులకు రైతు భరోసా,2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు, ఏ ఎం సీ చైర్మన్, ఫ్యాక్స్ చైర్మన్ మరియు సభ్యులు అటు రైతుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని పదవులకు న్యాయం చేయాలని కేకే మహేందర్ రెడ్డి వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వ హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి, నాయకులు గంగి స్వామి, ఎలుక రాజు, నుస్రత్, గాడిచర్ల శ్రీనివాస్, స్టీఫెన్, రామచంద్రారెడ్డి, నర్సింలు,మల్లయ్య, లక్ష్మణరావు, అంజా గౌడ్, శంకర్ ,బంగ్లా రాజు, టేకుమల్ల ప్రవీణ్, ప్రభాకర్,అంజా గౌడ్, నాంపల్లి, సతీష్ రెడ్డి, భూమరాజం, రాజం, శ్రీనివాస్, సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీజ ,మురళి నాయక్, రఘువీరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్కింగ్ ప్రకారమే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

తారతమ్యాలు లేకుండా పనులు చేయాలని వార్డు సభ్యుల ధర్నా

మార్కింగ్ ప్రకారం పనులు చేపట్టకుంటే మళ్లీ ఆందోళన చేస్తామని హెచ్చరిక

ముత్తారం,నవంబర్ 27(విజన్ ఆంధ్ర)



మండలంలోని కాసర్లగడ్డ చౌరస్తా వద్ద ఆర్అండ్బీ రోడ్డు వెడల్పు పనుల్లో తారతమ్యాలు లేకుండా రికార్డుల ప్రకారం పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ధర్నాకు దిగారు. ఆర్అండ్బీ అధికారులు 66 అడుగుల మేర రోడ్డు మార్కింగ్ ఇవ్వాలని,ఆ మార్కింగ్ ఆధారంగానే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.రోడ్డు వెడల్పు విషయంలో ఎలాంటి తారతమ్యాలు చూపకుండా అందరికీ ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు.

సమాచారం అందుకున్న ఎస్సై రవికుమార్ ధర్నా స్థలానికి చేరుకుని వార్డు సభ్యులతో మాట్లాడారు.అనంతరం ఆర్అండ్బీ అధికారులతో మాట్లాడి సమస్యను వివరించారు.ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ రికార్డ్ మార్కింగ్ ప్రకారం పనులు చేపడతామని అధికారులు హామీ ఇవ్వడంతో వార్డు సభ్యులు ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. ఆర్అండ్బీ అధికారులు 66 అడుగుల మార్కింగ్ ఇచ్చి,దాని ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు మార్కింగ్ చేయకపోతే తిరిగి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షుడు కుక్కల చంద్రమౌళి,ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, ముత్తారం వార్డు సభ్యుల ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్యాల లక్ష్మీ దేవేందర్, వార్డు సభ్యులు మల్యాల రమ స్వామి,ఊదరి రమ పెద్దులు, మేదరి రాజశేఖర్, ఐత రమేష్, పింగిలి మౌనిక సురేందర్ రెడ్డి,మొగిలి ప్రశాంత్, చల్ల రాజేందర్ ఉన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి..!

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? మేము చేసిన అభివృద్ధిని నిరూపిస్తాం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు సవాల్

మెట్పల్లి డివిజన్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):



2లో..

కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఇప్పటివరకు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని, అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు సవాల్ విసిరారు.

బీజేపీ మెట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్

కరీంనగర్ ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు

కేవలం రూ.10కే ఎండీ వైద్యుడి సంప్రదింపులు.. అన్ని రకాల వైద్య పరీక్షలు, శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి

కరీంనగర్, నవంబర్ 27 - విజన్ ఆంధ్ర



2లో..

కరీంనగర్ జిల్లా ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు కేంద్ర ప్రయోగశాల, శస్త్రచికిత్సలు, లోపలి

కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు

అలుగునూర్ అరెస్టు నుంచి స్వరాష్ట్ర సాధన వరకు.. ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తుచేసిన సర్దార్ రవీందర్ సింగ్

నవంబర్ 29న దీక్షా దివస్ సభ.. నగర ప్రజలకు ఆహ్వానం

కరీంనగర్, నవంబర్ 27 విజన్ ఆంధ్ర



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన పోరాటం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని కరీంనగర్ తొలి మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు.అలుగునూర్ చౌరస్తా వద్ద కేసీఆర్ అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించిన ఘటనను ప్రస్తావిస్తూ, ఆ పరిణామాల అనంతరం తెలంగాణ ఉద్యమం మరింత విస్తృతమైందని తెలిపారు. ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించినప్పటికీ ప్రజల ఆకాంక్షనునిలువరించలేకపోయారని పేర్కొన్నారు.తెలంగాణ సాధన అనేది ఒక్కరి పోరాటం కాదని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు సమష్టిగా చేసిన ఉద్యమ ఫలితమని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఎందరో ఉద్యమకారులు చేసిన త్యాగాలు, కృషిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ నెల 29న అలుగునూర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ స్మారక సభకు సంబంధించి కరీంనగర్ నగరంలో పోస్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు గడపగడపకు వెళ్లి ప్రజలకు ఆహ్వానాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. సభకు నగరం నుంచి ప్రజలు, ఉద్యమకారులు, యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ ప్రస్థానాన్ని, కేసీఆర్ దీక్షా దివస్ ప్రాధాన్యతను గుర్తుచేసుకునేలా ఈ సభ నిర్వహిస్తున్నట్లు సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు.

ఎమ్మెల్యే సంజయ్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి..!

(మొదటి పేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎంపీ ధర్మపురి అరవింద్ తన ఎంపీ నిధుల నుంచి కోరుట్ల నియోజకవర్గానికి సుమారు రూ.7 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. ఈ నిధులను దేవాలయాల అభివృద్ధి, పాఠశాలల అభివృద్ధి, సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీలు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు మెట్‌పల్లిలో సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులను సైతం ఎమ్మెల్యే ప్రారంభించలేకపోతున్నారని విమర్శించారు. గతంలో టీటీడీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హయాంలో కూడా మెట్‌పల్లి కళ్యాణ మండపం పునరుద్ధరణ జరగలేదని ఆరోపించారు. దేవుడి పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తోందంటూ ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడటం సరికాదని, అభివృద్ధి అంశాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకు దిగడం తగదని వారు పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే అభివృద్ధిపై బహిరంగ చర్చ జరగాలని అన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధి పనులు, ఎంపీ నిధులతో చేపట్టిన కార్యక్రమాలను ఆధారాలతో నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సంజయ్ కూడా తాను చేసిన అభివృద్ధి పనుల వివరాలతో ముందుకు రావాలని సవాల్ విసిరారు. మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధిని నిరూపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వడ్డేపల్లి శ్రీనివాస్, గుంటుక సదాశివ్, కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, ధర్మపురి వేణుగోపాల్, బొడ్ల నాగేష్, లింగేశ్వర్, పూడికారపు కిషోర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, కోరుట్ల పట్టణ నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా బాధ్యులు సుద్దవేని మహేష్, ఎర్ర లక్ష్మి, పీసు రాజేందర్ రెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర రాజేందర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేవలం రూ.10 నామమాత్రపు రుసుముతో ఎండీ వైద్యుల సంప్రదింపులు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు వైద్యులను గౌరవించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ చైర్మన్ చిట్టి మల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. కేవలం రూ.10కే ఎండీ వైద్యుడి సంప్రదింపులు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. వైద్య సేవలతో పాటు సేవా కార్యక్రమాలను ముందు కూడా కొనసాగిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రారంభోత్సవానికి హాజరైప్రారంభించిన మాజీ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గంగుల కమలాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వైద్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

ఎఫ్ ఎల్ న్ మిడ్ లైన్ ఎగ్జామ్స్ పరిశీలన: డిఇఓ.

బోయినపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

తేదీ 26, 27 /11/2026 రోజున రాజన్న సిరిసిల్ల డిఇఓ విజయసాగర్ గారు ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా నిర్వహించే మిడ్లైన్ పరీక్షల నిర్వహణ ఆన్లైన్ నమోదును ఎం పీ పీ ఎస్ కొదురుపాక పాఠశాలను ఉదయం 10 గంటలకు సందర్శించి తగు సూచనలను తెలియజేశారు. ఎఫ్ ఎల్ న్ భాగంగా పిల్లల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుట కొరకై నిరంతరం మనమందరం కృషి చేయవలసి ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రవి కుమార్. ఉపాధ్యాయులు. సురేంద్ర స్వామి, సుజాత, పాల్గొనడం జరిగింది.



అప్పుల బాధతో వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు చోరీ:

బెట్టింగ్ అప్పులు తీర్చేందుకు చోరీకి పాల్పడిన నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు.

చోరీ చేసిన బంగారు గొలుసు , ఒక ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం.

వివరాలు వెల్లడించిన వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు.

బోయినపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...కోనరావుపేట మండలం,పల్లె నిజామాబాద్ గ్రామానికి చెందిన ముష్టం వెంకటేష్, తండ్రి పేరు: అంజయ్య, వయస్సు: 29 సంవత్సరాలు అనే వ్యక్తి హైదరాబాద్‌లో ఐటీఐ పూర్తి చేసి ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో వెంకటేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి మొదట కొంత డబ్బు గెలిచినప్పటికీ, అనంతరం పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడు. దాంతో హైదరాబాద్ నుండి స్వంత గ్రామానికి వచ్చి ఇక్కడే వుంటున్నాడు. ఇక్కడ కూడా బెట్టింగ్ కోసం తన భార్య బంగారు నగలను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులు కూడా బెట్టింగ్ లో పెట్టి పోగొట్టుకున్నాడు, అంతేకాకుండా తెలిసిన వారి వద్ద అబద్ధాలు చెప్పి అప్పులు తీసుకొని ఆ డబ్బులను కూడా బెట్టింగ్‌లో పోగొట్టుకున్నాడు. ఈక్రమంలో పోగొట్టుకున్న డబ్బులను తిరిగి సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనానికి పథకం వేయగా తనకు బంధువులైన కోదురుపాక గ్రామానికి చెందిన బొంగొని రాజవ్వ (అమ్మమ్మ) ఇంట్లో ఒంటరిగా ఉన్నట్లు తెలుసుకొని, ఆమె మెడలో బంగారు గొలుసు ఉండటాన్ని గమనించి



దొంగలించాలనుకున్నాడు.తేదీ 18-11-2026న సాయంత్రం తన పల్సర్ బైక్‌పై కోదురుపాకకు చేరుకొని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మంకీ క్యాప్ ధరించి రాజవ్వ ఇంట్లోకి ప్రవేశించి గుర్తు పట్టకుండా వెంటనే లైట్ ఆఫ్ చేసి అనంతరం ఆమె నోటికి తువ్వాలు అడ్డుపెట్టి బెదిరించి, మెడలో ఉన్న బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు.రాజవ్వ కొడుకు లక్ష్మీనారాయణ ఇచ్చిన పిర్యాదు మేరకు బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేయడం జరిగింది. వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ దర్యాప్తు ప్రారంభించగా సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందుతుని ఈరోజు ఉదయం సుమారు 11 గంటల సమయంలో కోదురుపాక ఎక్స్ రోడ్ వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న చోరీ చేసిన 10 గ్రాముల బంగారు గొలుసు, ఒక బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ శ్రీ ని ఎ ా స్ ు ల ు తెలిపారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, అప్పుల ఊబిలో కూరుకుపోయి నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో తమ జీవితాలను నేరాల వైపు మళ్లించుకోవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.నిధుతుణ్ణి పట్టుకోవడంలో కృషి చేసిన వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ధర్మతేజ, కాశిం, శ్రీధర్, యాకుబ్ లను డిఎస్పీ గారు అభినందించారు.

మరోసారి జాతీయ వేదికపై జగిత్యాల వైద్యుడు డాక్టర్ శంకర్

న్యూఢిల్లీలో జరిగే అఖిల భారతీయ ఫిజీషియన్ల జాతీయ సదస్సులో ప్రసంగించే అవకాశం

జగిత్యాల డివిజన్ ఇంచార్జి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)

జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ భీమనాతిని శంకర్ మరోసారి జాతీయ స్థాయిలో తన వైద్య పరిజ్ఞానాన్ని పంచుకునే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు.

న్యూఢిల్లీలో 2027 ఫిబ్రవరి 18 నుంచి 21 వరకు నిర్వహించనున్న అఖిల భారతీయ ఫిజీషియన్ల జాతీయ సదస్సులో



ప్రసంగించేందుకు ఆయనకు ఆహ్వానం లభించింది. ఈ సదస్సులో "గర్భధారణ సమయంలో థైరాయిడ్ సమస్యలు -- నిర్ధారణ, నివారణ, చికిత్సా విధానాలు" అనే కీలక అంశంపై డాక్టర్ శంకర్ ప్రసంగించనున్నారు.గర్భిణుల్లో థైరాయిడ్ సమస్యల గుర్తింపు, వాటి వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, ముందస్తు నివారణ చర్యలు, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలపై ఆయన వైద్యులకు అవగాహన కల్పించనున్నారు.జగిత్యాల ప్రాంతానికి చెందిన వైద్యుడు మరోసారి జాతీయ స్థాయి వైద్య సదస్సులో ప్రసంగించే అవకాశం దక్కించుకోవడం పట్ల పట్టణ ప్రముఖులు, అభిమానులు, బంధుమిత్రులు, సహచర వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ శంకర్‌కు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి గుర్తింపులు పొందాలని ఆకాంక్షిస్తున్నారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరుతో తల్లి భావోద్వేగం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపిన మైలారం రాము

వేములవాడ, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)



వేములవాడ పట్టణంలో కుమారుడిని కోల్పోయి, సొంత ఇల్లు కూడా లేని నిరుపేద తల్లికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆమె భావోద్వేగానికి గురయ్యారు. ఎన్నో కష్టాల్లో ఉన్న తమ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరే అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి, రాష్ట్ర రజక సంఘం నాయకుడు మైలారం రాము మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక కుల పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల గ్రామపంచాయతీ ముందు నిరసన

కేజీ టు పీజీ ఉర్దూ మీడియం పాఠశాల ప్రక్కన నిర్మిస్తున్న వివో బిల్డింగ్ అక్రమ నిర్మాణం ఆపివేయాలి

గంభీరావుపేట నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)

గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ గారి భర్త గ్రామ పంచాయతీని మరియు గ్రామ ప్రజల చేత ఎన్నుకోబడ్డ వార్డ్ మెంబర్స్ చేసిన తీర్మానాలను కాదని తన ఇష్టానుసారంగా గంభీరావుపేట గ్రామంలోని కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలో ఉర్దూ మీడియం పాఠశాల వద్ద అక్రమ వివో బిల్డింగ్ నిర్మాణం



చేస్తున్నాడని, గతంలో అభివృద్ధి విషయంలో 9 వివో సంఘ భవనాల నిమిత్తమై 8 వివో సంఘ భవన నిర్మాణ నిమిత్తమైగ్రామపంచాయతీలో తీర్మానం చేశామని. అంతేకాకుండా అక్కడ కానీ స్థలాలు ఎంపిక చేయబడలేదు. అదేవిధంగా 9వ వివో సంఘమైన ఉర్దూ మీడియం పాఠశాల ప్రక్కన నిర్మిస్తున్నందున అక్కడ వద్దని అధికారులకు వినతి పత్రం అందించడం తర్వాత గ్రామపంచాయతీలో పాలకవర్గ తీర్మానం ప్రవేశపెట్టి ఓటింగ్ జరుపగా అనుకూలంగా ముగ్గురు మాత్రమే వ్యతిరేకంగా కట్టవద్దని 13 మంది సంతకాలు చేయడం జరిగింది. ఎందుకంటే కేజీ టు పీజీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతమంతా భవిష్యత్తులో ఎడ్యుకేషన్ హబుగా మారనున్నందున అక్కడ వద్దని చెప్పడం జరుగుతుంది తప్ప ఇందులో ఎలాంటి స్వార్థం లేదని ప్రజలు గమనించాలని కోరారు.

కాబట్టి ఉప సర్పంచ్ గా అభివృద్ధి విషయంలో సహకరిస్తాం కానీ తన స్వార్థం కోసం విలువైన స్థలాలలో అవసరమైనవి కాకుండా అనవసరమైనవి కడితే వ్యతిరేకిస్తామని లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి అన్నారు. ఈట్టి నిరసనలో ఆయన వెంట 14వ వార్డు సభ్యులు పిట్ల శ్రీమతి మరియు రెండవ వార్డ్ చిలుక ప్రశాంత్ లు పాల్గొన్నారు.

సీఎం రేవంత్, ఎమ్మెల్యే సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

మల్యాల, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నూతన చేయూత పింఛన్లు మంజూరైన సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ పింఛన్లు మంజూరు చేయడం పట్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ముత్యంపేట గ్రామ



సర్పంచ్ దారం ఆది రెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ చేయూత పింఛన్లు మంజూరు చేసి ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి, గ్రామానికి పింఛన్లు మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారం ఆది రెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి, వార్డు సభ్యులు పూడూరి స్వామి, మల్యాల అనిల్, ఒల్లల మహేష్, నాగులాపేట సంజీవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాక లక్ష్మణ్, తాళ్ల హరినాథ్, ఇతర నాయకులు, కార్యకర్తలు మరియు పింఛన్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎగువ మానేరు జలాశయం నుండి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయాలి

గంభీరావుపేట నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)

ఎగువ మానేరు జలాశయం నుండి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయాలని పరివాహక ప్రాంత రైతులు గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ స్తూపం వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. జలాశయంలో నిండుకుండల నీరు ఉన్నాయని అయినా నీటిని విడుదల చేయడం లేదని, యాసంగి పంటలకు నీటిని విడుదల చేయాలని రైతుల డిమాండ్ చేశారు.



ఎస్సై ఆర్. బాలరాజు ధర్నా వద్దకు చేరుకొని రైతులకు సముదాయించి ధర్నా విరమింప చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం కెళ్ళి తాసిల్దార్ మారుతీ రెడ్డికి రైతులు వినతిపత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయకట్టు రైతులు ఎడబోయిన రాజు,ఆకునూరి రాజేందర్, ఎండ్రాల రవీందర్ రావు,ఆకునూరి శ్రీనివాస్, కముటం వెంకట్, పిట్ల నర్సింలు , పురం రాము, దుద్దెడి నారాయణ,గుండెల్లి కళ్యాణ్,పంపరి మహేష్ ,దాసరి చెంద్రం, తోట్ల మల్లేష్ యాదవ్, జక్కుల నవీన్ నవీన్ తో పాటు పలు రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనతోనే రైతాంగానికి భరోసా

ముత్తారం,నవంబర్ 27(విజన్ ఆంధ్ర)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1,200 మంది తెలంగాణ బిడ్డల ప్రాణత్యాగాలు,ఎంతోమంది ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.పదేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో రైతాంగానికి భరోసా కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, రెండో పంట సాగుపై ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివాస్‌కు సబ్బండ వర్గాల ప్రజలు, రైతులు, యువత పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్కారం సర్పంచ్ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ కుమార్,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్‌కు సబ్బండ వర్గాలు తరలిరావాలి

జన్మదిన వేడుకలకు సేవా స్ఫూర్తి జోడించిన బీజేపీ జాతీయ నాయకులు కొమ్ము సాయిరాజు!

గిరిజన విద్యార్థుల క్రీడా ప్రతిభకు చేయూత.. జక్కన్నపల్లి వసతి గృహానికి ఆటల సామగ్రి పంపిణీ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

కరీంనగర్, నవంబర్ 2 । విజన్ ఆంధ్ర:

జన్మదిన వేడుకలు అంటే కేవలం కేక్ కటింగ్‌లు, సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తే ఆ వేడుకలకు మరింత ప్రత్యేకత చేకూరుతుందని నిరూపించారు బీజేపీ జాతీయ నాయకులు కొమ్ము సాయిరాజు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి జన్మదినాన్ని పురస్కరించుకుని ధర్మారం మండల కేంద్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో జక్కన్నపల్లి గిరిజన వసతి గృహ విద్యార్థులకు వాలీబాల్, షటిల్ బ్యాట్లు తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. గిరిజన విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల ముఖాల్లో ఆనందం నింపుతూ వారికి అవసరమైన ఆట వస్తువులను అందించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కొమ్ము సాయిరాజు మాట్లాడుతూ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమం చేపట్టాలనే ఆలోచనతో క్రీడా సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల



జీవితాల్లో చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని వివరించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం, అవసరమైన క్రీడా సామగ్రి అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబరిచే సామర్థ్యం ఉందని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి, వారి ప్రతిభను వెలికితీసేందుకు తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని సాయిరాజు తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వెనుకబడిన వర్గాల విభాగం జిల్లా నాయకులు మేడవేణి శ్రీనివాస్, ధర్మారం బీజేపీ మండల అధ్యక్షులు తీగుల్ల సతీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, గోనె సాయి, మండల ఉపాధ్యక్షులు కర్రే లక్ష్మణ్, మాజీ యువ మోర్చా అధ్యక్షులు కొలిపాక మణికంఠ, బీజేపీ నాయకులు మేడవేణి శరత్, కుంట రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, నేరెళ్ల రమేష్, సందెల దినేష్, తుమ్మల రమేష్, విద్య మరి రాజేందర్, గుండేటి శ్రీనివాస్, గిరిజన వసతి గృహ ప్రధానాచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ డివిజన్ మాల మహానాడు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

డివిజన్ కన్వీనర్‌గా బొల్లం దేవరాజు

వేములవాడ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)

పట్టణంలో శుక్రవారం నిర్వహించిన మాల మహానాడు సమావేశంలో వేములవాడ డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ మాల మహానాడు, జిల్లా మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు తుంగ శివరాజు సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. డివిజన్ కన్వీనర్‌గా బొల్లం దేవరాజు, కో-కన్వీనర్‌గా నీరటి కిరణ్ కుమార్, యూత్ అధ్యక్షుడిగా రొండి మధుకర్, మీడియా ఇన్‌చార్జిగా సంటి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా తిక్కల నవీన్ కుమార్, కన్వీనర్‌గా పండుగ నిరంజన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తుంగ దేవరాజు మాట్లాడుతూ మాలలంతా ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు కృషి చేయాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సంఘ



బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన డివిజన్ కన్వీనర్ బొల్లం దేవరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాలల ఐక్యత, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు జక్కుల యాదగిరి, నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల కమలాకర్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షుడు ఏసు కుమార్, కోనరావుపేట మండల అధ్యక్షుడు మందాల శ్రీనివాస్, వివిధ మండలాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కుమ్మరిపెల్లిలో ఉచిత మధుమేహం, బీపీ పరీక్షలు

రాయికల్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):



డయాబెటిస్ మంత్‌లో భాగంగా లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మధుమేహం, బీపీ పరీక్షల కార్యక్రమం 27వ రోజున కుమ్మరిపెల్లి గ్రామంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 48 మందికి ఉచితంగా మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించగా, ఏడుగురికి మధుమేహం ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, క్లబ్ సభ్యులు సామల సత్యనారాయణ, సంకోజి అశోక్, వార్డు సభ్యుడు సంకె సాగర్, దొంతి నాగరాజు, బొంగు రాజు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి.

డాక్టరేట్ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయునికి సన్మానం

మేడిపల్లి / భీమారం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) :

కల్వకోట గ్రామంలోని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ లో ఇటీవల లూసియానా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య



ను రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో చిన్నయ్య చేసిన సేవలను లూసియానా యూనివర్సిటీ గుర్తించి డాక్టరేట్ తో సన్మానించడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గాజంగి రాజేశం, ముక్కెర శేఖర్, దాసరి కృష్ణ హరి రిసోర్స్ పర్సన్లు రాజమల్లయ్య, చిప్ప మల్లేశం, చిలువేరి విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, ఆకు రమేష్, మనోహర్, గిరిధర్, తోట శంకరయ్య, నరసింహరెడ్డి, సతీష్, చంద్రప్రకాష్, రవీందర్, రమాదేవి, వేణుమాధవ్, శంకర్ సురేష్, అయిత పద్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాలలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

రాయికల్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):



మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని 4, 5వ వార్డుల పరిధిలో రెండో బైపాస్ రహదారిపై రూ.2 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ప్రారంభించారు. డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక మురుగునీరు రహదారిపైకి చేరడంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ఇతర డ్రైనేజీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మల్యాల మండలంలో నూతన 'చేయూత' పెన్షన్ల మంజూరుపై హర్షం

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కావడంతో సంబరాలు

మల్యాల, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 'చేయూత' పెన్షన్ల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడంతో మల్యాల మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులు కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

?మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు ప్రజా ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేసి, ఖాతాల్లో నగదు జమ చేయడం ఎంతో సంతోషకరమన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర వర్గాలకు అందుతున్న ఈ ఆర్థిక సాయం వారి కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.

?కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ



అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు చేరువ చేయడంలో నిరంతరం శ్రమిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిల్ట్రీ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నక్క అనిల్, ఆయా గ్రామాల సర్పంచులు ఇట్టిరెడ్డి శ్వేతా రెడ్డి గుడిపేట, జంగిలి హనుమంతు సర్వపూర్, బద్దం సంధ్య తిరుపతిరెడ్డి రాంపూర్, మెట్పల్లి లత తాటిపల్లి, మరాఠీ సంధ్యా సత్తయ్య లంబాడిపల్లి, గాతం అంజయ్య మ్యాడంపల్లి, బల్మూరి పాపారావు మనాల, కొండపలకల గోదాదేవి పోతారం, గుర్రం విజయ్ రాజారాం, కరుణ బల్వంతాపూర్, గాదం కుమార్ ఓగులాపూర్, ఉపసర్పంచ్ కాటుకం వినయ్, నాయకులు పొన్నం మల్లేశం, కంచర్ల లక్ష్మణాచారి, పరశురాం, మహిళా నాయకురాలు లహరి, మంద తిరుపతి, దూస వెంకన్న, మురళి, ఇట్టే రమణ, చేయూత పెన్షన్ లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంజన్న సన్నిధికి గవర్నర్ దంపతులు

30న కొండగట్టులో ప్రత్యేక పూజలు.. అనంతరం జేఎన్‌టీయూలో జిల్లా అధికారులతో భేటీ

మల్యాల, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ఈ నెల 30వ తేదీన జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. సతీమణి జానకి శుక్లా, అధికారిక సిబ్బందితో కలిసి ఆయన జిల్లాకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం కొడిమ్యాల మండలం నాచుపల్లిలోని జేఎన్‌టీయూ కళాశాలలో జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.



?పర్యటన సాగనుందిలా..

?ఉదయం 9:20: హైదరాబాద్ లోక్‌భవన్ నుంచి బయలుదేరి 9:30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

?ఉదయం 9:40: బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 10:30 గంటలకు నాచుపల్లి జేఎన్‌టీయూ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

?ఉదయం 10:45: రోడ్డు మార్గంలో బయలుదేరి కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుంటారు. ఉదయం 11:30 గంటల వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనం స్వీకరిస్తారు. ఆలయ అధికారులు గవర్నర్ దంపతులను సన్మానిస్తారు.

?ఉదయం 11:40: కొండగట్టు నుంచి తిరిగి నాచుపల్లి జేఎన్‌టీయూకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12:45 గంటల వరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారు.

?మధ్యాహ్నం 12:45 – 1:30: భోజన విరామం.

?మధ్యాహ్నం 1:30: జేఎన్‌టీయూ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో తిరుగు ప్రయాణమై 2:20 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి, అక్కడి నుంచి 2:35 గంటలకు లోక్‌భవన్‌కు చేరుకుంటారు.

సింగరేణి సహకారంతో స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్-వీటిసి మేనేజర్ పోరెడ్డి మాధవ రెడ్డి

రామగిరి నవంబర్ 27(విజన్ ఆంధ్ర)

సెంటినరీకాలనీ సింగరేణి సహకారంతో స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆర్జీ-1 వీటిసి మేనేజర్ పోరెడ్డి మాధవ రెడ్డి తెలిపారు. సెంటినరీ కాలనీ లో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ గురించి తెలియజేయడానికి పలువురిని ప్రత్యేకంగా కలిశారు. ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ లో మహిళలను అసెంబ్లీ ఆపరేటర్ గా నియమించడానికి కంపెనీ యాజమాన్యం అంగీకారం తెలిపిందని తెలిపారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన మహిళలకు ప్రతి నెల రూ.20733/- జీతం చెల్లించనున్నారు. సోలార్ ప్యానెల్



మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ లో ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ద్వారా వివిధ రకాల పోస్టులు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ లో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. జగిత్యాల లో న్యాక్ ఆధ్వర్యంలో 10వ తరగతి పాస్ అయిన వారికి వెల్డింగ్ లో మూడు నెలలు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ప్రైవేట్ లో జాబ్ గ్యారెంటెడ్ ఒరింటెడ్ తో ఈ శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు 8332975090కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు,రిటైర్డ్ డిజిఎం ఇనుగాల లక్ష్మీనారాయణ, ఐఎఫ్ టియు జనరల్ సెక్రెటరీ ఆకుల వెంకన్న, ఒర్రె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం చదువుతో ఉన్నత శిఖరాలకు ఎదగండి సర్పంచ్ లక్ష్మీరాజం

తంగళ్ళపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)



బాల్య,ముందస్తు,బలవంతపు వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మోర లక్ష్మీరాజం హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ,సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాల్య వివాహాల వల్ల పిల్లల విద్య,ఆరోగ్యం,భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు,పాఠశాల సిబ్బంది,స్థానిక ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి: చిందం రమేష్

తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.

బోయినపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):



తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ అన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన మహోద్యమ ప్రస్థానంలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. నాటి ఉద్యమ త్యాగాలను, పోరాట స్ఫూర్తిని మరోసారి స్మరించుకుంటూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిందం రమేష్ కోరారు.

తంగళ్లపల్లిలో దీక్షా దివాస్ సభకు ముమ్మర ప్రచారం

చలో కరీంనగర్ ను విజయవంతం చేయండి: బీఆర్ఎస్

తంగళ్ళపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)

కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో ఈ నెల 29న నిర్వహించనున్న కేసీఆర్ దీక్షా దివాస్ స్ఫూర్తి సభ – చలో కరీంనగర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని తంగళ్ళపల్లి బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం తంగళ్ళపల్లి పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ చేపట్టిన 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే



నినాదంతో సాగిన చారిత్రాత్మక దీక్షను ప్రజలకు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చేసిన పోరాటం,త్యాగాలను వివరిస్తూ దీక్షా దివాస్ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లారు. సభకు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం తంగళ్ళపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి,మాజీ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల నర్సయ్య,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూర్మని రాజశేఖర్ రెడ్డి,మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,వేణుగోపాలరావు,మహేష్ యాదవ్,తంగళ్ళపల్లి పట్టణ,మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలకు మరింత లబ్ధి

రాయికల్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేదలకు మరింత మేలు జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండపల్లి రవీందర్ రావు, పట్టణ అధ్యక్షుడు వాసం రాజేందర్, సీనియర్ నాయకుడు కోలా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ రుణాలు అందిస్తూ మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి సొంతింటి కలను నిజం చేస్తోందని, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మరింత మేలు చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు మరిపల్లి శ్రీనివాస్ గౌడ్, తంగెళ్ల రమేష్, ఏనుగు మల్లారెడ్డి, నిమ్మల శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజ్జుల మోహన్ రెడ్డి, నాగారం హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, సర్పంచులు అంజయ్య, నీరటి శ్రీనివాస్, మాలావత్ ప్రసాద్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, నాయకులు బాపురపు నర్సయ్య, మ్యాకల కాంతారావు, కొత్తపల్లి మున్ను, జలపతి, గోపాల్, బొద్దుల శివకుమార్, పడిగెల నరసింహ, కాషవేణి రాజేష్, కటుకం సాయి, మచ్చ శేఖర్, గట్టుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా నమోదు వేగవంతం చేయాలి

అర్హులైన ప్రతి కుటుంబానికీ ఆర్థిక భరోసా కల్పించాలి

స్థానిక కౌన్సిలర్లతో సమన్వయంతో పనిచేయాలి

సమీక్ష సమావేశంలో పురపాలక ఛైర్మన్ పుల్కం రాజు

వేములవాడ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకం నమోదు ప్రక్రియను పట్టణంలోని అన్ని వార్డుల్లో వేగవంతం చేయాలని పురపాలక సంఘం ఛైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ లోకేశ్, వార్డు అధికారులతో కలిసి ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా కొనసాగుతున్న బీమా నమోదు ప్రక్రియ పురోగతిని ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, స్థానిక కౌన్సిలర్లను సంప్రదిస్తూ వారి సలహాలు, సూచనలతో సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. వార్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో మేనేజర్ సంపత్‌రెడ్డి, ఆర్ఐ రాజేందర్, వార్డు అధికారులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కిసాన్ మేళా:

రేపు జిల్లెళ్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహణ.

బోయినపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):



రాజన్న సిరిసిల్ల జిల్లా...రైతుల అభ్యున్నతి కోసం ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు ఆత్మ పథకం ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించనున్నారు. ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లెళ్ల వ్యవసాయ కళాశాలలో ఈ కార్యక్రమం జరగనుంది.ఈ కిసాన్ మేళాలో రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, మెరుగైన విత్తన రకాలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ యంత్ర పరికరాలు, ప్రభుత్వ పథకాలు, వివిధ ఆధునిక వ్యవసాయ కార్యక్రమాల గురించి నిపుణులు అవగాహన కల్పించనున్నారు.రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని, అధిక దిగుబడులు సాధించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని అన్నిమండలాల నుండిరైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ్రాణ, ఆత్మ రాజన్న సిరిసిల్ల అధికారులు కోరారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే రైతులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించామని పేర్కొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి... జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పనా.....

ఓదెల నవంబర్ 27,(విజన్ ఆంధ్ర)



పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పనా మేడం ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల మూడవ యూనిట్ పరీక్షలు నిర్వహణను పర్యవేక్షించారు.రాబోయే పబ్లిక్ పరీక్షలు,ప్రయోగ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత ను పరిశీలించారు.ప్రయోగశాలల ను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఫిబ్రవరిలో జరిగే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని,ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోని, ఇంటర్మీడియట్ తర్వాత గల ఉపాధి అవకాశాలను ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు.కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన (నీటి శుద్ధి యంత్రము)ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అమరేందర్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్‌లో రాజీనామా కలకలం!

ఓదెల నవంబర్ 27,(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి శుక్రవారం తన రాజీనామా లేఖ ద్వారా ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో స్పష్టం చేశారు. ఇప్పటివరకు తనకు సహకరించిన పార్టీ అధిష్ఠానానికి, స్థానిక నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.


To,
The Congress Party Leaders and My Fellow Party Members and Followers of Odela Mandal,
Peddapalli District.

Subject: Resignation from the Position of Mandal Party President, Odela.

Respected Leaders and Dear Followers,

I, Moola Premsagar Reddy, hereby submit my resignation from the position of Mandal Party President, Odela, due to personal health issues.

I would like to make it clear that this decision is solely due to my health condition and has nothing to do with the Congress Party, its leadership, or any party-related matters.

I sincerely thank the Congress Party leaders, my fellow party members and all my followers for trusting me, supporting me and placing their confidence and hopes in me throughout these years.

It has been an honour and privilege to serve the party and the people of Odela. I will always cherish the love, respect and support I have received from everyone.

Thank you all for standing by me and believing in me throughout my journey.

With sincere gratitude,
Moola Premsagar Reddy
Odela, Peddapalli District

పార్టీకి అండగా నిలిచిన నాయకుడి రాజీనామా!

మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఒక్కసారిగా అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ కోసం పనిచేసిన నాయకుడు బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

ఎమ్మెల్యేకు సన్నిహితుడిగా గుర్తింపు.. అయినా రాజీనామా ఎందుకు?

స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడిగా గుర్తింపు పొందిన మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మొదటి నుంచి ఆయన వెంటే ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అలాంటి నాయకుడు అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

అనారోగ్యమే అసలు కారణమా? ఇతర పరిణామాలేమైనా ఉన్నాయా?

తన రాజీనామా లేఖలో అనారోగ్య కారణాలను పేర్కొన్నప్పటికీ, ఈ నిర్ణయం వెనుక ఇతర అంశాలేమైనా ఉన్నాయా? పార్టీ అంతర్గత పరిణామాలు ప్రభావం చూపాయా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. అయితే ఈ ఊహాగానాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

మండల కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు తప్పదా?



మూల ప్రేమ్ సాగర్ రెడ్డి రాజీనామాతో ఓదెల మండల కాంగ్రెస్‌లో నాయకత్వ బాధ్యతలపై చర్చ మొదలైంది. ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడిని నియమిస్తారా? పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ప్రస్తుత నాయకత్వం ఈ పరిణామంపై ఎలా స్పందిస్తుంది? అన్నది ఆసక్తికరంగా మారింది.

రాజీనామాతో ముగిసిందా? రాజకీయ చర్చకు తెరలేచిందా?

ఒకవైపు అనారోగ్య కారణాలతో రాజీనామా చేసినట్లు స్పష్టంగా ప్రకటించినప్పటికీ, మరోవైపు ఆయన రాజీనామా స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ఈ పరిణామం మండల కాంగ్రెస్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? పార్టీ శ్రేణుల్లో నెలకొన్న చర్చకు అధిష్ఠానం ఎలాంటి సమాధానం ఇస్తుంది? అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

తాడూర్ లో పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమం

తంగళ్ళపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల,సిరిసిల్ల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తాడూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం పచ్చదనం – పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి గ్రామాన్ని శుభ్రం చేశారు. అదేవిధంగా గ్రామంలో వివిధ ప్రాంతాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ లావణ్య మాట్లాడుతూ పచ్చదనంపై,ప్లాస్టిక్ వినియోగంపై గ్రామంలోని ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచితే చాలా వ్యాధులను రాకుండా కట్టడి చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సదానందం,ఉప సర్పంచ్ శ్రీధర్,పంచాయతీ కార్యదర్శి కవిత,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి

జూలపల్లి నవంబర్ 27(విజన్ ఆంధ్ర):

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే యాసంగి సీజన్‌లో వర్షపాతం తగ్గి, సాగునీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి (ఏవో) టీ. ప్రత్యూష సూచించారు. బుధవారం మండలంలోని వడ్కపూర్, కాచాపూర్, కీచులాటపల్లి, వెంకట్రావుపల్లి, బాల్‌రాజుపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. వరి పంటకు అధిక నీరు అవసరమవుతుందని, ఉన్న నీటి వనరులను పొదుపుగా వాడుకునేందుకు తక్కువ నీటితో పండే ప్రొద్దుతిరుగుడు, శనగ, మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వాతావరణ మార్పులను ముందుగానే అంచనా వేసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకుంటే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, ఏఈవో రాకేష్, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



గుజరాత్ లో జరిగిన జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, సీఐడీ డబ్ల్యూఏఎస్ఐ పద్మలకు రజత పతకం

అభినందించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

కరీంనగర్, నవంబర్ 27 విజన్ ఆంధ్ర

గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అఖిల భారత స్థాయి టేబుల్ టెన్నిస్ జట్టు పోటీల్లో తెలంగాణ పోలీస్ శాఖ తరపున హుజూరాబాద్ సహాయ పోలీస్ కమిషనర్ వి. మాధవి మరియు సీఐడీ విభాగం మహిళా సహాయ ఉప నిరీక్షకురాలు కె. పద్మ విశేష ప్రతిభ కనబరిచారు. మహిళల జంటల 50 ఏళ్లు పైబడిన విభాగంలో వీరిద్దరూ రజత పతకాన్ని సాధించి రాష్ట్రానికి, పోలీస్ శాఖకు



గర్వకారణంగా నిలిచారు.
గుజరాత్ లో జరిగిన జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన వీరిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారుఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఒకవైపు కఠినమైన పోలీస్ విధులు నిర్వర్తిస్తూనే, మరోవైపు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడం తోటి సిబ్బందికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
తమ క్రీడా ప్రతిభను గుర్తించి నిరంతరం ప్రోత్సహిస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంకిమరియుఉన్నతాధికారులకు ఏసీపీ వి. మాధవి, డబ్ల్యూఏఎస్ఐ కె. పద్మలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మేడిపల్లి భూముల రీ-సర్వే పై గ్రామ సభ

తహసీల్దార్ పర్నంది సుమన్

రామగిరి నవంబర్ 27(విజన్ ఆంధ్ర)

మేడిపల్లి భూములకు సంబంధించిన రీ సర్వే ప్రక్రియపై శనివారం ఉదయం 10.30 గంటలకు రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ తెలిపారు. ఈ గ్రామ సభలో మేడిపల్లి భూములకు సంబంధించిన రీ సర్వే అంశాలపై



చర్చించనున్న నేపథ్యంలో, సంబంధిత రైతులందరూ సమావేశానికి హాజరు కావాలని తహసీల్దార్ సూచించారు. రైతులు గ్రామ సభలో పాల్గొని తమ భూములకు సంబంధించిన వివరాలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మేడిపల్లి భూములకు సంబంధించిన రీ సర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం అవసరమని, గ్రామ సభను విజయవంతం చేయాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.